## క్వీన్ విక్టోరియా టీ పార్టీ

వ్యాపారం, క్రికెట్ రంగాల్లో తనదైన ముద్రవేసిన సోలీ ఆడమ్ పాపులారిటీ బకింగ్‌హామ్ ప్యాలెస్ దాకా పాకింది. అది బ్రిటన్ రాణి క్వీన్ విక్టోరియా ఇచ్చే గార్డెన్ టీ పార్టీకి ఆయనను నడిపించింది. రాచప్రాసాదం ఏటా వివిధ రంగాల ప్రముఖులకు టీ పార్టీ ఇస్తుంది. రాణి నుంచి ఆహ్వానం అందుకోవడం గొప్ప సత్కారంగా భావిస్తారు.



1982లో తమ ఇంటికి విందుకు వచ్చిన భారత జట్టుతో..

అవకాశాలను గమనించింది. పాకిస్థాన్‌కు తిరిగి వచ్చాక.. తన సోదరులను ఇంగ్లండ్‌లోని పరిశ్రమల్లో పనికి వెళ్లమని ప్రోత్సహించింది. తానే ఆర్థిక సహాయం కూడా అందించింది. సోలీ వాళ్ల నాన్న 1954లో ఇంగ్లండ్ ప్రయాణమయ్యాడు. తర్వాత తొమ్మిదేండ్లకు 1963, అక్టోబర్ 14న ఇంగ్లండ్‌లో అడుగుపెట్టాడు సోలీ. అప్పుడు తన చేతిలో ఉన్నది ఒక పౌండ్ మాత్రమే! డ్యూస్‌బరీలో ఉన్న తండ్రిని కలిశాడు. పద



1990లో స్పెన్ విక్టోరియా ప్రిస్ట్లీ కప్ గెలిచిన ఆనందంలో..

హారేళ్లు నిండని కారణంగా పరిశ్రమలో పని చేసేందుకు సోలీని అనుమతించలేదు. దాంతో.. విక్టోరియా పాఠశాలలో ఫౌండేషన్ కోర్సుల్లో చేరాడు. ఆసియా ఖండం నుంచి వసల వచ్చిన కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన పాఠశాల అది. ఫౌండేషన్ కోర్సుల్లో ఉత్తీర్ణుడైన తర్వాత.. ఊళి పరిశ్రమలో కార్మికుడిగా చేరాడు సోలీ. ఈలోగా 'ఆడమ్' కుటుంబ సభ్యులంతా కరాచీ నుంచి డ్యూస్‌బరీ చేరుకున్నారు.

### ఆట కోసం వేట

కార్మికుడిగా పనిచేస్తున్నా.. సోలీకి మాత్రం క్రికెట్ మీదే ప్రాణం గుంజుతూ ఉండేది. ఫ్యాక్టరీలో ఆదివారం సెలవు కావడంతో.. క్రికెట్ ఆడే అవకాశం కోసం తిరిగేవాడు. ఈక్రమంలోనే ఆసియా దేశాల నుంచి వచ్చినవాళ్లు ఏర్పాటు చేసుకున్న 'బాట్లీ ముస్లిం క్రికెట్ క్లబ్' పరిచయమైంది. వాళ్లతో ఆడిన ట్రయల్ మ్యాచ్‌లోనే సత్తా చాటాడు. బౌలర్‌గా నాలుగు వికెట్లు తీయడంతోపాటు బ్యాట్‌తోనూ దీటుగా ఆడి నలభై పరుగులు సాధించాడు. దాంతో 'ఎక్సలెంట్ పెర్ఫార్మెన్స్' అంటూ తోటి ఆటగాళ్లతో పొగిడించుకున్నాడు. కానీ, క్లబ్ నిబంధనల ప్రకారం మ్యాచ్‌కి 20 పెన్నీలు కట్టాలి. దాంతో డబ్బుల్లేక ఆ అవకాశం వదలుకున్నాడు. అయినా.. సోలీలో మాత్రం ఆడాలనే ఆశ చావలేదు. బరిస్టల్ ట్రేడ్ హాల్ క్లబ్‌లో చేరాడు. ఇందులోనైతే డబ్బులు కట్టకుండానే ఆడే అవకాశం ఉంటుంది. ఇది బ్రిటిష్ క్రీడాకారుల క్లబ్. ఈ క్లబ్ తరఫున డ్యూస్‌బరీ డిస్ట్రిక్ట్ లీగ్‌లో ఆడాడు.

సచిన్ తెందూల్కర్ ఇండియాలో రంజీ క్రికెట్ ఆడుతున్న రోజులవి. ఒకనాడు అతనికి సోలీ నుంచి పిలుపు అందింది. యార్క్‌షైర్ కౌంటీలో ఆడించే అవకాశం ఉన్నదన్నది ఆ ఆహ్వాన సారాంశం. 130 ఏళ్ల యార్క్‌షైర్ కౌంటీ చరిత్రలో.. ఆటగాళ్లంతా ఆ ప్రాంతం వాళ్లే! బ్రిటిషర్లకు తప్ప మరొకరికి అవకాశం ఉండేది కాదు. కానీ, ఆ రోజు సోలీ ఆడమ్ మాటే చెల్లింది. సచిన్ తెందూల్కర్ ఆ కౌంటీ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో ఇదో మలుపు. ఆనాటి పత్రికలు 'ద మ్యాన్ బిహైండ్ రిక్రూటింగ్ సచిన్' అంటూ సోలీని పొగిడేస్తూ వార్తలు ప్రచురించాయి. ఆ కౌంటీలో ఆడుతూనే.. సచిన్ తనను తాను తీర్చిదిద్దుకున్నాడు.

మధ్యతరగతి కుటుంబానికి చెందిన యువ సచిన్‌కు.. తనింట్లోనే ఆశ్రయం ఇచ్చాడు సోలీ. అప్పటికి సచిన్‌కి వాషింగ్‌మెషిన్ వాడటం కూడా రాదు. ఒకనాడు సోలీ ఇంటికి ఫోన్ చేస్తే.. ఆయన భార్య మరియం ఎత్తింది. 'వాషింగ్ మెషిన్ ఎలా వాడాలి?' అని సచిన్ అడిగితే.. 'సర్ఫ్ వేసి, దుస్తులు వేసి, నీళ్లు పోసి, మూత పెట్టి, స్విచ్ ఆన్ చేయ్' అని ఆమె చెప్పింది. ఆమె చెప్పినట్టే చేశాడు సచిన్. కాసేపటికి మళ్లీ సోలీ ఇంటికి ఫోన్ చేశాడు. మళ్లీ ఆమే ఎత్తింది. 'వా

## దేవుడు పంపిన మనిషి

షింగ్ మెషిన్ లోంచి విపరీతంగా నురుగ వస్తోంది. గదంతా అడుగులోతు పరుచుకొని పోయింది. ఇల్లు నిండిపోయేలా ఉంది. ఏం చేయాలి?' అని భయపడుతూ అడిగాడట. 'నువ్వేం చేశావు?' అని ఆమె అడిగితే.. 'మీరు చెప్పినట్టే చేశా!' అని చెప్పాడట సచిన్. 'సర్ఫ్ ఎంత వేశావ్?' అని మరియం అడిగితే.. 'ప్యాకెట్ మొత్తం!' అని సచిన్ సమాధానం. దాంతో ఆమెకు సమస్య అర్థమైంది. వెంటనే అక్కడికి వెళ్లి, ఇల్లు శుభ్రం చేసింది. టీనేజీ కుర్రాడైన సచిన్‌ను తమ ఇంటికి తీసుకువెళ్లి.. తమతోనే ఉండని చెప్పింది. తన దుస్తులు ఉతికి, అమ్మలా అన్నం పెట్టింది. సచిన్ ఆత్మకథలోనూ.. 'యార్క్‌షైర్ కౌంటీలో ఆడటం నా కెరీర్‌లోనే టర్నింగ్ పాయింట్. సోలీ ఆడమ్ సహాయం లేకపోతే క్రికెట్‌లో ఇంత వేగంగా ఎదిగేవాడినే కాదు' అని రాసుకున్నాడు. 'క్రికెటర్ల కోసం దేవుడు పంపిన మనిషి.. సోలీ ఆడమ్' అంటూ చెప్పేవాడు సచిన్.

ఆటకు దారి చూపిస్తాడు. ఆటగాడికి మెలకువలు నేర్పిస్తాడు. కావాలంటే ఆర్థిక సహాయం చేస్తాడు. ఆయన సహకారంతో మూడు వందల మందికిపైగా క్రికెట్‌లో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. 1975 నుంచి 1990ల మధ్య కాలంలో భారత క్రికెట్‌కి ప్రాతినిధ్యం వహించిన ఏ జట్టులో చూసినా.. కనీసం తొమ్మిది మంది క్రీడాకారులు సోలీ ఇంట ఆశ్రయం పొందినవాళ్లో, సోలీ క్లబ్ క్రికెట్ ఆడించినవాళ్లో, సోలీ సహాయం పొందినవాళ్లో కావడం విశేషం. ఎవరికి ఏ కాంట్రాక్ట్ కావాలన్నా సోలీని కాంటాక్ట్ కావాలని అనుకునేవాళ్లు. ఆటగాడి ఉత్సాహం, ఆడమ్ ప్రోత్సాహం ఒక విజయవంతమైన ఫార్ములాగా ఇంగ్లండ్ క్రికెట్ కౌంటీలో ప్రచారం పొందింది.



సచిన్, కాంబ్లీ, కుటుంబ సభ్యులతో విందు